
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | శుక్రవారం 18 జూలై 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీ



- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు
- మీ ఆలోచనలు వినటానికి, ఆవిష్కరణల గురించి తెలుసుకోవడానికి ఇక్కడకు వచ్చా
- గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగింది

**అమరావతి**

ఏపీని హైడ్రోజన్ వ్యాలీగా మారాలని నిర్ణ యించామని.. అందుకు అవసరమైన టెక్నాలజీ మీరు తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు దిశానిర్దేశం చేశారు. మీ ఆలోచనలు వినటానికి, ఆవిష్కరణల గురించి తెలుసుకోవడానికి ఇక్కడకు వచ్చానని చెప్పుకొ చ్చారు. రెండు రోజులు పాటు మీరు ఇక్కడ ఉం టారని తెలిపారు. గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగిందని వ్యాఖ్యా నించారు. శుక్రవారం అమరావతి యూనివర్సి టీలో జరిగిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ సమ్మి ట్‌లో వివిధ కంపెనీల సీఈవోలతో సీఎం చంద్ర బాబు సమావేశం అయ్యారు. ఈ సదస్సులో గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం, ప్రస్తుతం ఉన్న అవసరాలకు అనుగుణంగా గ్రీన్ హైడ్రోజన్‌తో విద్యుత్తు ఉత్పత్తికి ఉన్న -

మిగతా2లో

# రాష్ట్రంలో ఇక డంపింగ్ యార్డులు కనిపించవు

**మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ**

**విదేశీ తరహాలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లను తీసుకొస్తున్నాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి**

**బయో మైనింగ్ పేరుతో గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడ్డారన్న ఎమ్మెల్యే**

**డంపింగ్ యార్డ్ లో బయో మైనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి నారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి**





**అంకుశం ప్రతినిధి అనంతపురం జూలై 18**

గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి మంచి చేయకుండా... 10 లక్షల కోట్లు అప్పు.. 85 లక్షల టన్నుల చెత్తను మిగిల్చిపోయారని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అన్నారు. అనంతపురం డంపింగ్ యార్డ్ లో ఇవాళ బయో మైనింగ్ ప్రక్రియను ఆయన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. 7 డివిజన్లలో కోటి 70 లక్షలతో డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణాలు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ..విదేశీ తరహాలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లను తీసుకొస్తున్నామన్నారు. నగరంలో 7 డివిజన్లకు సంబంధించిన డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. వైసిపి నాయకులు 3.30 లక్షల టన్నుల చెత్త తరలిస్తామని అవినీతికి పాల్పడ్డారని, 30 ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపించబోతున్నామన్నారు. 12.27 కోట్ల రూపాయలతో 1.68 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేస్తున్నామని, అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డులో చెత్త కనిపించదన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ గ్రాంట్ ఫండ్స్ ను విడుదల

- మిగతా2లో

# చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన టిటిడి ఈవో జె.శ్యామలరావు

**అంకుశం న్యూస్ తిరుమల జూలై 18**

తిరుపతి శ్రీ కపిలేశ్వర స్వామివారి ఆలయానికి శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు రానున్న నేపథ్యంలో ఆలయంలో ఏర్పాట్లను టీటీడీ ఈవో జె.శ్యామలరావు శుక్రవారం సాయంత్రం అధికారులతో కలిసి పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు పర్యటన సందర్భంగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఈవో ఆలయ పరిసరాలు, పార్కింగ్, క్యూలైన్లు, పాదరక్షలు భద్రపరచు కౌంటర్లు, పుష్కరిణి, జలపాతం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, సివి అండ్ ఎస్ఓ మురళీకృష్ణ, ఎస్ఈలు మనోహర్, వెంకటేశ్వర్లు, విజిఓ సురేంద్ర, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఆరోగ్యశాఖ డెప్యూటీ ఈవో సోమన్ నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# ‘కూటమి నాయకుల అరాచకాలను ప్రశ్నించాలి’

- రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనియంగా ఉంది
- చంద్రబాబు వంద అబద్ధాలు చెపితే... లోకేష్ 200 అబద్ధాలు చెబుతున్నాడు
- గతంలో స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టాలని చెప్పిన లోకేష్ ఇప్పుడు అదే మీటర్లు పెట్టడం ఎంతవరకు సమంజసం
- వైఎస్సార్‌సీపీ ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ

# స్థానిక సంస్థల నిధులు వారికే.. ప్రభుత్వం వాడుకోదు

- స్థానిక సంస్థల నిధులను వాటికే కేటాయిస్తాం
- గత ప్రభుత్వం లాగా ఆ నిధులను కూటమి ప్రభుత్వం వాడుకోదు
- కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు త్వరలో వస్తున్నాయి
- సర్పంచ్‌లు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు తమ ప్రాంతాలు అభివృద్ధి చేసుకునేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది



**నెల్లూరు**

కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు త్వరలో వస్తున్నాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన నిధులను కేంద్రం పంపనున్నట్లు మంత్రి వెల్లడించారు. శుక్రవారం నాడు ఆయన మీడియా తో మాట్లాడుతూ... స్థానిక సంస్థల నిధులను వాటికే కేటాయిస్తామని.. గత ప్రభుత్వం లాగా ఆ నిధులను కూటమి ప్రభుత్వం వాడుకోదని స్పష్టం చేశారు. సర్పంచ్‌లు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు తమ ప్రాంతాలు అభివృద్ధి చేసుకునేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. గతంలో సచివాలయాలు ప్రారంభించి పూర్తి చేయకుండా వదిలేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఈ వ్యవస్థను గాడిలో పెట్టడానికి

- మిగతా3లో

## ఎండిపోయిన చేలుచూసి
# కంటతడి పెడుతున్న వ్యవసాయ రైతులు

**చెరిగిపోతున్న ఆశలు  కాలువలలో నీరు లేక  ఆవేదనకు గురవుతున్న రైతులు**





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 18:** ప్రభుత్వ నిర్లక్ష్యం, ఎమ్మెల్యే మొద్దుబారిన తత్వం వల్లే ఈ భయంకర పరిస్థితి రైతుల కష్టాల పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటానికి సిద్ధం! ఈరోజు మేము వస్తున్నామని తెలిసి.. ఎమ్మెల్యే తన కుమారుడిని పంపించి చేతులు దులుపుకున్నాడు. రైతు సమస్యలంటే అంత అలుసా రామకృష్ణారెడ్డి? కైకవోలు గ్రామ పరిధిలోని రైతులు తీవ్రమైన నీటి ఎద్దడితో తీవ్రంగా నష్టపోతున్నవైనం. కాలువల ద్వారా సాగు నీరు అందకపోవడంతో, పెట్టుబడులుపెడుతున్నప్పటికీ ఎటువంటి లాభం లేకుండా పోతుందన్న ఆవేదన రైతులలో నెలకొంది. ఒక రైతు మాట్లాడుతూ, ఇప్పటి వరకు సుమారు ?8,000 ఖర్చయ్యింది. మిగిలిన పనులు పూర్తి చేయాలంటే ఖర్చు ?15,000 నుండి ?18,000 వరకు పెరుగుతుంది. కానీ నీరు లేకపోతే ఈ పెట్టుబడి అంతా వృథా అవుతుంది. మేము కౌలులో చేస్తున్నాము. ఇప్పుడే పరిస్థితి ఇలాంటిది అయితే, రాబోయే రోజులు ఎలా ఉంటాయో భయంగా ఉంది" అని తన బాధను వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, స్థానిక శాసనసభ్యులు మరియు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి కాలువల ద్వారా నీటి సరఫరాను పునరుద్ధరించాలని, అనపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. లేకపోతే ఈ ఖరీఫ్ సీజన్ పూర్తిగా సంక్షోభంలో పడుతుందన్న ఆందోళన రైతుల్లో ఉంది. రైతుల సంక్షేమం కోసం మా పోరాటం కొనసాగుతుంది. రానున్న రోజుల్లో రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోకపోతే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మరిన్ని ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నాము అని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్దంకి ముక్తేశ్వరావు(రాష్ట్ర నాయకులు), గుత్తుల రమణ (మండల కన్వీనర్), సాంబత్తుల చంటి(అనపర్తి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు), పేపకాయల వెంకట లక్ష్మి వెంకట రమణ(జడ్పీటీసీ ఎంపీటీసీ సభ్యులు),కోసూరి వాసు ,(సర్పంచ్ ల సమాఖ్య అధ్యక్షుడు),తిమ్మరాజు రాజా బాబు(ఎంపీటీసీ),పండు(ఉప సర్పంచ్),శివాజీ రాజు,రామచంద్ర చౌదరి(మాజీ నీటి సంఘాల అధ్యక్షులు), నీలం సత్తిబాబు, ఎల్లె సాగర్, సాంబత్తుల సురేష్, సావాడ సూరిబాబు, మేడిశెట్టి త్రిమూర్తులు,జి.తాతబ్బాయి, రాయుడు చౌదరి, సావాడ వెంకటరమణ,సావాడ రాంబాబు ,కౌలు రైతులు తదితరులు పార్టీ నాయకులు, మండల నేతలు, రైతు విభాగం నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోండి

**– జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్**



**అంకుశం న్యూస్ పుట్టపర్తి, జూలై 18 :**జనవరి 1, 2026 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ పేర్లను ఓటర్ జాబితాలో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో డిఆర్వో విజయసారధితో కలసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్మాట్లాడుతూ.. 2026 జనవరి 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవచ్చునన్నారు. అదే సమయంలో, మృతి చెందిన వ్యక్తులు, గ్రామం వదిలి శాశ్వతంగా వలస వెళ్లిన వారు, ఒకే వ్యక్తి పేరు రెండు సార్లు నమోదు అయిన వారి పేర్లు ఓటర్ జాబితా నుండి తొలగించబడతాయన్నారు. అలాగే ఓటర్ల పేర్లు, వయస్సు లేదా ఇతర వివరాల్లో పొరపాట్లు జరిగి ఉన్న ఉన్నవారికి ఓటరు సవరణ అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పిస్తుందన్నారు.ఈ పనుల నిర్వహణ కోసం మొత్తం 1576 మంది బూత్ లెవెల్ అధికారులను నియమించామన్నారు. ఒక్కో నియోజక వర్గం వారిగా ఒకరిని ఎంపిక చేసి మొత్తం ఆరు నియోజకవర్గాలకు ఆరు మంది బిఎల్వోలను ఎంపిక చేసి ఢిల్లీలో వారికి తగిన శిక్షణ ఇచ్చారన్నారు. ఓటరు జాబితా, పోలింగ్ స్టేషన్ల మార్పులు వంటి అంశాలపై నియోజకవర్గాల్లో మీ స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులతో అన్నారు. .సంబంధిత అధికారులు నియోజకవర్గాల వారీగా దరఖాస్తులు స్వీకరిస్తూ.. ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తున్నామన్నారు. బూత్ లెవెల్ అధికారులు ఇంటింటా వెళ్లి అర్హులైన ఓటర్లను నమోదు చేస్తున్నారన్నారు. ఓటర్ల జాబితాలో ఏవైనా మార్పులు, సవరణలు అవసరమైతే సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారిని సంప్రదించి దరఖాస్తు చేయవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నుండి సామకోటి ఆదినారాయణ, బిజెపి నుండి భరత్ కుమార్, వైసిపి నుండి రవినాయక్, జే ఎస్ పి నుండి సతీష్ కుమార్, బి ఎస్ పి నుండి నాగరాజు ఎలక్షన్ సెల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హెూంగార్డులకు అండగా ఉంటాం

**ముగ్గురు హెూంగార్డుల కుటుంబాలకు ఆర్థిక సాయం**

**జిల్లా ఎస్పీ పి.జగదీష్ గారి చేతుల మీదుగా రూ. 4,63,200/- ల చెక్కులు అందజేత**

**వితరణగా ఒక్క రోజు వేతనాన్ని అందజేసిన ఉమ్మడి జిల్లా హెూంగార్డులకు అభినందనలు తెలియజేసిన జిల్లా ఎస్పీ జగదీష్**






**అంకుశం క్రైమ్ ప్రతినిధి అనంతపురం జూలై 18 :**అనంతపురం జిల్లాలో హెూంగార్డ్స్ కి అన్ని విధాలుగా అండగా ఉంటామని వారి కుటుంబాలకి ఏ కష్టం వచ్చినా తోడుగా ఉంటామని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ అన్నారుఉమ్మడి అనంతపురం జిల్లాలో గత నెలలో వేర్వేరుగా అనారోగ్యంతో మృతి చెందిన ముగ్గురు హెూంగార్డులకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆర్థిక సాయం అందించారు. సత్యసాయి జిల్లాకు చెందిన హెూంగార్డు బి తిరుపాల్ నాయక్ కుటుంబానికి జిల్లా హెూంగార్డుల ఒక్కరోజు వేతనం నుండీ రూ. 4,33,200/- మరియు ఫ్లాగ్ ఫండ్ కింద రూ. 10 వేలు... మరియు అనంతపురం జిల్లాలో పని చేస్తూ మరణించిన లక్ష్మిరెడ్డి కుటుంబానికి ఫ్లాగ్ ఫండ్ కింద రూ 10 వేలు ... శ్రీసత్యసాయి జిల్లా హెూంగార్డుగా పని చేస్తూ చనిపోయిన నరసింహులు కుటుంబానికి రూ. 10 ఫ్లాగ్ ఫండ్ కింద ఆర్థిక సాయం అందించారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS గారు ఈ మొత్తాన్ని చెక్కుల రూపంలో జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్లో శుక్రవారం అందజేశారు. ఈ డబ్బును వృథా చేసుకోకుండా పిల్లల/కుటుంబ అభివృద్ధికి వినియోగించుకోవాలని ఎస్పీ గారు సూచించారు. ఉమ్మడి జిల్లా హెూంగార్డులు తమ గౌరవ వేతనంలో ఒక రోజు వేతనాన్ని ఇలా మృతిచెందిన సహచర హెూంగార్డు కుటుంబాలకు అందజేయడం అభినందనీయమని ఎస్పీ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు పవన్ కుమార్, రాముడు, ఆర్ ఎస్ ఐ జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలోని పాత భవనాలను
# భక్తుల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలి

**టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధికారులకు ఆదేశం**





**అంకుశం న్యూస్ తిరుపతి జూలై 18:** తిరుమలలోని పాత భవనాలను భక్తుల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్ది ఉపయోగంలోకి తీసుకురావాలని టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలలో నిరుపయోగంగా ఉన్న అన్నపూర్ణ క్యాంటీన్ భవనాన్ని శుక్రవారం ఉదయం అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా భవన పరిస్థితిపై ఆరా తీస్తూ మరమ్మతులు చేయడం లేదా ఆ ప్రాంతంలో కొత్త భవనాన్ని నిర్మించడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు. అంతకుముందు హెచ్ వీడీసీ, బాలాజీ నిలయం, తిరుమల మందిరం(ఆంధ్రో రెస్ట్ హౌస్) విశ్రాంతి భవనాలను పరిశీలించి పరిస్థితిని బట్టి మరమ్మతులు, పునర్నిర్మాణంపై కార్యాచరణ రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో టీటీడీ సీఈ సత్య నారాయణ, ఈఈ వేణు గోపాల్, డిప్యూటీ ఈవో భాస్కర్, పంచాయతీ & రెవెన్యూ డిప్యూటీ ఈవో వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పోలీసుల రాజ్యం

**తాడిపత్రిలో వైసీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం**

**అనంత వెంకట్రామిరెడ్డి వైసీపీ జిల్లా అధ్యక్షులు**







**అంకుశం న్యూస్ అనంతపురం, జూలై 18 :**రాష్ట్రంలో అనంతపురం జిల్లాలో పోలీసుల రాజ్యం కొనసాగుతున్నదని కోర్టులను సైతం లెక్కచేయకుండా పోలీసులు వ్యవహరిస్తున్నారని అధికారం శాశ్వతం కాదని పోలీసులు గుర్తించుకోవాలని వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి అన్నారు మాజీ శాసనసభ్యుడు కేతిరెడ్డి పెద్దారెడ్డి కి కోర్టు ఆదేశాలున్న సమావేశాలకి తాడిపత్రికి రాకుండా అడ్డుకోవడం దుర్మార్గమైన చర్యని ఇది ఎక్కువ కాలం కొనసాగుదని పోలీసులు ఆలోచించుకోవాలని పోలీసులు తీరు మారకపోతే పోరాటం తప్పదని అనంత వెంకట్రాంరెడ్డి హెచ్చరించారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలో వైసీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం.. హాజరైన వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్టీ పరిశీలకులు నరేష్‌రెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్, జెడ్పీ చైర్మన్ గిరిజమ్మ, కేతిరెడ్డి పెద్దారెడ్డి కోడలు హర్షిత రెడ్డి, వైఎస్ఆర్సిపి నేతలు రమేష్ రెడ్డి, ఫయాజ్ భాష, పేరం స్వర్ణలత, వెంకట్రామిరెడ్డి, బొంబాయి రమేష్, బాబు, సూర్యనారాయణ రెడ్డి, పుల్లారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హరినాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ తదితరులు 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లు, క్యూ ఆర్ కోడ్ ఆవిష్కరించిన నాయకులు13 నెలలుగా చంద్రబాబు చేస్తున్న మోసాలను ఎండగట్టిన నాయకులు ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ...జమిలి వచ్చినా, సాధారణ ఎన్నికలు వచ్చినా మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి మనమంతా సమిష్టిగా పని చేద్దాం.లిఅని వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు. చంద్రబాబు సూపర్ సిక్స్ అంటే అవినీతి, అరాచకాలు, హత్యలు, అత్యాచారాలు, అక్రమ కేసులు, ఫేక్ ప్రచారాలు తాడిపత్రి నియోజకవర్గంలోకి పెద్దారెడ్డిని ఎందుకు రానివ్వడం లేదు.? కోర్టు ఆదేశాలు కూడా అధికారులు పట్టించుకోవడం లేదు. అని వెంకట్రాంరెడ్డి అన్నారు. మాజీ మంత్రి డాక్టర్ శైలజనాథ్ మాట్లాడుతూతాడిపత్రిలో అహంకారపూరితంగా వ్యవహరిస్తున్న వారిపై కలిసికట్టుగా పోరాడుదాం.. లివైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరికి భయపడాల్సిన పనిలేదు. ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు మోసాలను వివరించండి లికూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మట్టి, ఇసుక, బూడిద అమ్మకాల్లోనే నాయకులు సరిపోయారు.లిశైలజను తారోపించారు తాడిపత్రి సింగనమల నియోజకవర్గాల్లో నీళ్లు లేక రైతాంగం ఇబ్బంది పడుతుంటే పట్టించుకునే వాళ్ళు కరువయ్యారు . పోలీస్ అధికారులు ఎక్కడైనా చట్టాన్ని అతిక్రమించి ప్రవర్తిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది.లిఅని మాజీ మంత్రి శైలజా నాథ్ హెచ్చరించారు

## పార్టీ ఆదేశాల్ని మనం పాటించి తీరాల్సిందే

**ఆత్మకూరు మండల టిడిపి నాయకులతో పరిటాల శ్రీరామ్**

**మనం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్న శ్రీరామ్**





**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 18:** అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ ఐకమత్యంతోసుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో వేగం పుంజుకోవాలని రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులకు ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కే.ఎస్.ఎస్, పోలింగ్ బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జిలు, ఇతర మండల నాయకులు పాల్గొన్నారు. ప్రస్తుతం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఎంతవరకు వచ్చిందన్నది.. పోలింగ్ బూత్ ల వారీగా ఆయన వివరించారు. చాలా చోట్ల తక్కువగా నమోదు కావడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడ బూత్ ఇన్చార్జిలు ఏం చేస్తున్నారని ఆయన ఆరా తీశారు. ఐదేళ్లపాటు వైసీపీని ఎదుర్కొని మనం అధికారంలోకి వచ్చామన్నారు. ఇప్పుడు ఆర్థికంగా ఎంతో లోటు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలి ఏడాదిలోనే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. గతంలో 2014 నుంచి 2019 వరకు మనం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించ లేకపోయమన్నారు. దీని కారణంగానే 2019లో ఓటమిని చవిచూసామన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి ఉండకుండా తొలి ఏడాదిలోనే మనం చేసిన అభివృద్ధి గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ అధిష్టానం ఆదేశించిందన్నారు. పార్టీ అధిష్టానం ఆదేశం ఏదైనా సరే మనం పాటించి తీరాలన్నారు. ఇక్కడ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా మనం ప్రజల్లోకి వెళ్లేందుకు ఒక మంచి అవకాశం అని.. ఇంకా ప్రజలకు ఏమైనా చేయాలన్నది తెలుసుకోవచ్చన్నారు. ప్రభుత్వానికి కూడా మనం అవసరమైనవి అడిగే అవకాశం ఉంటుందని శ్రీరామ్ అన్నారు. ఇంత మంచి కార్యక్రమం విషయంలో నిర్లక్ష్యం తగదన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని నిర్ణీత గడువు లోపు టార్గెట్ చేరుకోవాలని సూచించారు..

# క్వాంటమ్ వ్యాలీతో యువతకు ఉజ్వల భవిష్యత్తు-ఎంపీ కేశినేని శివనాథ్

- కేశినేని ఫౌండేషన్, ఎ.పి.ఎస్.ఎస్.డి.సి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా
- పిబి సిద్ధార్థ కాలేజీలో జాబ్ మేళా ను ప్రారంభించిన ఎంపీ కేశినేని, ఎమ్మెల్యే గద్దె, కలెక్టర్ లక్ష్మీశా





**అంకుశం న్యూస్ విజయవాడ జూలై 18 :** ముఖ్యమంత్రి దార్శనికతకు ప్రతిరూపమైన క్వాంటమ్ వ్యాలీతో రాష్ట్రంతో పాటు దేశ ముఖచిత్రమే మారబోతోందని, దీంతో యువతకు ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు.కేశినేని ఫౌండేషన్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థఏపీఎస్ఎస్డీసీ), ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో మెగా జాబ్ మేళాను ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం.రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ జాబ్‌మేళాలో 40కుపైగా సంస్థలు పాల్గొన్నాయి. ఎస్ఎస్సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ, బీటెక్, పీజీ విద్యార్హతలతో ఉద్యోగాలు ఇచ్చేందుకు సంస్థలు ఇంటర్వ్యూలు నిర్వహించాయి. ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగావకాశాల కల్పనతో పాటు ప్రతి ఇంటి నుంచి ఒక పారి శ్రామికవేత్త కావాలనే ఉద్దేశంతో సీడాప్ (ఎస్ఈఈడీఏపీ) ద్వారా పెద్దఎత్తున నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉచితంగా భోజనం, వసతి కల్పిస్తూ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటుచేయనున్నట్లు వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన వికసిత్ భారత్, ముఖ్యమంత్రి నేతృత్వంలోని స్వర్ణాంధ్రకు యువతే రథసారథులు అని, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రతిఒక్కరూ ఎంటర్‌ప్రెన్యూర్ దిశగా అడుగులేయాలని సూచించారు. విజయవాడ అంటేనే ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌నకు మారుపేరని, ట్రేడ్ సిటీగా పేరుందని.. ఇక్కడి నుంచే ఎంతోమంది ఉన్నత స్థానాలకు ఎదిగారని పేర్కొన్నారు. రూ. 500తో ఓ చిన్న ఉద్యోగిగా కెరీర్ ప్రారంభించి, స్వయంకృషితో ఎంటర్‌ప్రెన్యూర్‌గా, రాజకీయ నేతగా ఎదిగిన శాసనసభ్యులు, గద్దెరామ్మోహన్, ఓ రైతు కుటుంబంలో జన్మించి ఐఏఎస్‌గా ఎదిగిన మన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వంటివారిని స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలని సూచించారు. జాబ్ మేళాలో ప్రతిఒక్కరికీ ఉద్యోగం రావాలని కోరుకుంటున్నానని.. ఒకవేళ ఏదైనా కారణంతో ఉద్యోగం రాకపోయినా, నిరుత్సాహ పడకుండా కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి కీలక నైపుణ్యాలు పరంగా సరిదిద్దుకొని కొత్త ఉత్సాహంతో తర్వాతి ఇంటర్వ్యూలకు, జాబ్ మేళాలకు హాజరుకావాలని సూచించారు. ఇందుకు తన సహాయసహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఎన్టీఆర్ జిల్లా లోని ఒక నియోజకవర్గంలో కేశినేని ఫౌండేషన్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎన్టీఆర్ వికాస ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తామని తెలిపారు. ఈ జాబ్ మేళాను నిర్వహించేందుకు అవకాశం కల్పించిన పి.బి. సిద్ధార్థ కాలేజీ ప్రిన్సిపాల్ రమేష్ కి ధన్యవాదాలు తెలిపారు. వైబ్రెంట్ విజయవాడలో ప్రతిభకు కొదవలేదు: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వైబ్రెంట్ విజయవాలో ప్రతిభకు కొదవలేదని.. అవకాశాలను అందిపుచ్చుకొని యువత కెరీర్ పరంగా ఉన్నత అవకాశాలను చేజిక్కించుకోవలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువతకు ఉద్యోగావకాశాల కల్పన, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించరన్నారు. ఇంతమంచి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన కేశినేని ఫౌండేషన్‌కు, హాజరైన సంస్థలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కలెక్టరేట్‌లోనూ ఎన్టీఆర్ వికాస ద్వారా ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నామని, నిరుద్యోగులు ఎప్పుడైనా ఇక్కడివచ్చి రిజిస్టర్ చేసుకోవచ్చన్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ జాబ్ మేళాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు, డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, జిల్లా ఉపాధికల్పన అధికారి సీహెచ్ మధుభూషన్‌రావు, వివిధ శాఖల అధికారులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం నగరాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నాం






- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- 1వ డివిజన్ ఎర్రనేల కొట్టాలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం
- ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నగరాభివృద్ధి జరుగుతోందన్న మంత్రి నారాయణ
- ఆర్థికంగా కష్టాలు ఉన్న అభివృద్ధి ఆపలేదన్న మంత్రి నారాయణ

**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 18:** ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ రాష్ట్రంలో ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం నగరంలోని ఒకటవ వార్డు ఎర్రనేల కొట్టాల కాలనీలో సూపర్ పాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పనితీరు గురించి ప్రజల స్పందన అడిగి తెలుసుకున్నారు. అనంతపురం నగరాన్ని అన్ని విధాల తీర్చి దిద్దుటకు కృషి చేస్తామని ముఖ్యంగా డ్రైనేజీ పనులు, రోడ్లు మంచినీటి సదుపాయాలు తదితర మౌలిక వసతుల కల్పన ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు ఈ సందర్భంగా మంత్రి నారాయణ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహిళకు చేయూత, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం రాష్ట్రంలోని ప్రాజెక్టుల పునరుద్ధరణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. పోలవరం, పోర్టులు,అమరావతి, స్టీల్ ప్రాజెక్టు ఫిషింగ్ హార్బర్లు నిర్మాణంతో రాష్ట్ర రూపురేఖలు మారుతాయన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పడానికి మంత్రి లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ .15000, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు , అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, డీఎస్సీ ద్వారా యువతకు ఉద్యోగ నియామకాలు అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ తదితర కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మరోవైపు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ సహకారాలతో అనంతపురం నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వంలో నాయకులు నిర్లక్ష్యం వల్ల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని ఏడాది కాలంలో ఈ పరిస్థితుల నుంచి కొంత బయటపడుతున్నామని వివరించారు. ఎన్నికలకు ముందు నగర ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని అయితే ప్రాధాన్యత వారిగా ఆ పనులు జరుగుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే ఏడాది కాలంలోనే నగర ప్రజలకు అభివృద్ధి అంటే ఏంటో చూపించమన్నారు. రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చూస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# మున్సిపాలిటీలో ఎస్సీలకు రాజకీయ ప్రాధాన్యత : సాకే హరి



**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 18:** మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్ కల్పించాలని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను సాకే హరి కోరారు.శుక్రవారం నగరంలోని ఆర్ & బి అతిథి గృహంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ గారిని కలసి రాజ్యాంగబద్ధంగా ఎస్సీలకు కేటాయించిన 15శాతం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 7సీట్లు కేటాయించాలని కోరుతూ సాకే హరి వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీగా 36 స్థానాలు ఉన్నప్పుడు ఎస్సీలకు మూడు స్థానాలు కేటాయించగా 2005లో కార్పొరేషన్ గా అభివృద్ధి చెంది 50 డివిజన్లుగా ఏర్పడినప్పటికీ అదే మూడు స్థానాలను కేటాయించడం అన్యాయమన్నారు.ఎస్సీలకు రిజర్వేషన్ సక్రమంగా అమలు చేయకపోవడంతో రాజకీయంగా ఎంతో వెనకబడిపోయామన్నారు. 5 లక్షల జనాభాలో అధిక శాతం ఎస్సీలున్నప్పటికీ మేయర్,డిప్యూటీ మేయర్ పదవులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్ల భాగంగా 50 స్థానాల్లో గాను ఏడు ఎస్సీలకు కేటాయించి తీరాల్సిందేనని లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఇర్ఫాన్. రామకృష్ణ,రాకెట్ల సూర్యనారాయణ. నాగరాజు. నరసింహులు. గణేష్ పాల్గొన్నారు.

## మట్టిమాఫియాను ఆధారాలతో సహా రామకృష్ణారెడ్డి అవినీతిని బట్ట బయలు చేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి

సంపద సృష్టి పేరుతో అవినీతి సంపద సృష్టిస్తున్నావా రామకృష్ణారెడ్డి?





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 18:** బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామంలో లింగాల చెరువులో కోటి రూపాయల అక్రమ మట్టి దందా రియల్ ఎస్టేట్ లేఅవుట్ల కోసం రైతుల నీటి హక్కుల దోపిడీ రైతులకు ప్రాణాధారంగా నిలిచే చెరువులను కూడా అనపర్తి బీజేపీ శాసనసభ్యుడు సొల్లు రామకృష్ణారెడ్డి కమర్షియల్ ప్రయోజనాల కోసం వాడుకుంటున్న తీరు తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. బిక్కవోలు గ్రామంలో ఉన్న లింగాల చెరువు నుంచి గత నాలుగు రోజులుగా రోజుకు వెయ్యి ట్రిప్పుల మట్టి తరలించబడుతోంది. ఎక్కడికి వెళ్తుంది ఈ మట్టి? అడిగితే లారీ డ్రైవర్లే చెబుతున్నారు బిక్కవోలు లేఅవుట్లకు,పక్కన కాకినాడ జిల్లాలో ఉన్న కరప ప్రైవేట్ లేఅవుట్లకు మట్టి తరలిస్తున్నారు. రైతుల నీటి అవసరాల కన్నా మట్టి వ్యాపారమే ముఖ్యమా సొల్లు రామకృష్ణారెడ్డి? ఈ చెరువు పైన ఉండటంతో వర్షాకాలంలో ఇది నీటితో నిండిపోయే అవకాశం ఉంటుంది. ఇప్పుడు ఇలా లోతుగా తవ్వడంతో చెరువులో నీరు నిలవదు. రేపు వర్షాలు పడితే చెరువులో నీరు నిలబడే అవకాశమే లేదు. ఇది ఏకంగా రైతుల సాగుపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. పశువులు దిగే స్థలాలు కూడా ప్రమాదంలో ఉన్నాయి. మళ్ళీ అదే కథ చెరువులు అమ్ముకుని కోట్లలో సంపద ఇదే ఎమ్మెల్యే గత పాలనలోనూ ఇదే బిక్కవోలు గ్రామంలో పేదల భూమిలో మట్టిని తవ్వి, దాదాపు రెండు కోట్ల రూపాయల విలువైన మట్టిని అమ్మి పెట్టుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఇప్పుడు మళ్ళీ అదే చెరువులో అదే మాయాజాలం. ఈసారి దాదాపు కోటి రూపాయల అవినీతి జరుగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. సంపద సృష్టి పేరుతో అవినీతి సంపద సృష్టిస్తున్నావా చంద్రబాబు నాయుడు గారు సంపద సృష్టి అని ప్రజలను మభ్య పెట్టడానికి చెబుతుంటే నువ్వు దాన్ని అవినీతి సంపద సృష్టించే టూల్‌గా వాడుకుంటున్నావు. నీ పాలనలో చెరువులు, మట్టి దిబ్బలు, కొండలు, అన్నీ వ్యాపార వస్తువులుగా మారాయి. ప్రజలకు ఏ మంచి చేయక, నీకు రోజూ లక్షల రూపాయలు నీ ఇంట్లోకి రావడమే నీ లక్ష్యం అయిపోయింది. ప్రాణాలను బలిగొన్న నిర్వాకం గత ఉదాహరణలు భయపెడుతున్నాయి గతంలో కాపవరం చెరువులో నలుగురు మరణించారు. నల్లమిల్లి గ్రామంలో కూడా ప్రాణనష్టం జరిగింది. ఇప్పుడూ ఇలాగే చెరువుల మట్టిని తవ్వి, గట్టులు లేకుండా వదిలేసి, ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారు. న్యాయం కోసం పోరాటం ఆగదు - వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున మేము స్పష్టంగా చెబుతున్నాం - నీ అవినీతి చర్యలను ఎప్పటికప్పుడు బహిరంగం చేస్తూ ఉంటాం. చెరువులు, రైతుల హక్కులు, నీటి ప్రాముఖ్యతపై మేము రాజీ పడబోము. ఒక్కొక్క ఆధారంతో నీ అవినీతికి వేలెత్తి చూపిస్తూనే ఉంటాం. ప్రజల కోసం, రైతుల కోసం మేము నిరంతరం పోరాడతాం. నాయకత్వం నైతికత కలిగి ఉండాలి, నీలా చెరువుల మట్టిని అమ్ముకుని అబద్ధపు భాషణాలు ఇచ్చే వ్యక్తిని కాదు.

## అహుడా పరిధిలో ల్యాండ్ బ్యాంక్ ని గుర్తించాలి

- : రాష్ట్ర మున్సిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ





**అంకుశం న్యూస్ అనంతపురము, జూలై 18:** ఉమ్మడి అనంతపురం జిల్లాలోనిఅహుడా పరిధిలో ల్యాండ్ బ్యాంక్ ని గుర్తించాలని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని ఎన్ఐసి భవనంలో నగర పాలక సంస్థ, అహుడా, పబ్లిక్ హెల్త్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, అహుడా చైర్మన్ టి.సి.వరుణ్ లతో కలిసి మంత్రి డా.పొంగూరు నారాయణ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి డా.పి.నారాయణ మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపాలిటీలను మరింత అభివృద్ధి చేయాలన్నారు. అహుడా పరిధిలో అవసరమైన ల్యాండ్ బ్యాంక్ ని ఎక్కువగా గుర్తించాలని ఆదేశించారు. ఎంఐజీ లేఔట్స్ ను అభివృద్ధి చేసి ప్రజలకు ప్లాట్లను కేటాయించాలన్నారు. మంచి భూములను నగరానికి దూరంగా కాకుండా దగ్గర్లో ఉండేవి చూడాలన్నారు. ఆయా లేఔట్స్ లో రోడ్లను, డ్రైనేజీలను నిర్మించాలన్నారు. చిన్న మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని, అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. కళ్యాణదుర్గం పరిధిలో ఎస్సీ కాలనీలలో అభివృద్ధి పనుల కోసం 25 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరలో సచివాలయ ఉద్యోగులకు సంబంధించి గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1కి ప్రమోషన్లను ఇవ్వడం జరుగుతుందని, వారిని డిప్యుటేషన్ ద్వారా నగరపాలక సంస్థలో నియమించుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మాట్లాడుతూ అహుడా పరిధిలో అవసరమైన మరింత ల్యాండ్ బ్యాంక్ ను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామన్న అన్నారు అన్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, కాపు భవన్, బిసి భవన్, ఇండోర్ స్టేడియంలో మరమ్మత్తులు, చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రామ్మోహన్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈఈ ఆదినారాయణ, నగరపాలక సంస్థ ఈఈ షాకిర్, టిడ్కో ఈఈ సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.